# అనామిక

## పి.వి.శేషారత్నం



పులి వేళ అయ్యింది.

నాలో పులి నెమ్మదిగా నిద్రలేచి ఒళ్లు విరుచుకుని టకు బయలు దేరేవేళ అయిందన్నమాట-

అంటే మధ్యాహ్నం రెండు గంటలు -

కొండజాతుల వాళ్లు తరచుగా ఉపయోగించే పదం - కొన్నాళ్ళు ఏజన్సీలో పనిచేసిన అనుభవంతో ఆ మాట పట్టుబడేందుకు బదులు ఆ పదం అనుభవంలోకి వచ్చింది. ఇప్పుడున్న హోదాలో పులివేళలకి కరువులేదు -

జోగులు ఇంకా రాలేదేమిటి చెప్మా ! కొంపదీసి హేండ్ ఇవ్వడుకదా!

నాలో పులి ఇంకా వేట పడక అసహనంతో చిందులేయ్యడం మొదలెట్టింది.

అందులోనూ లేతలేడి నెత్తురు రుచి చూసిన నాలో అగ్ని జ్వాలలు -

జోగులు విశాఖపట్నంలో నా నమ్మినబంటు - నా హోదాకు ఉద్యోగానికి ఈ చిన్న హోటలు నప్పకపోయినా జోగులు సాహచర్యం కోసం ఇక్కడే తప్పని సరిగా దిగుతాను.

ఆరునెలలకి రెండు కేంప్‌లయినా విశాఖపట్నం తగులుతాయి నాకు -

ఆఫీసుపని అయినా అవకపోయినా పులివేళకి జోగులు అందించే వేటకోసం పడిచస్తానుఎప్పుడూ

కనబడని దేవుడు నాకేలోటూ చెయ్యలేదు -

అందం -

ఐశ్వర్యం -

మంచి ఉద్యోగం -

హోదా -

ఐదవతనమే తక్కువన్నట్టు - వీటన్నిటికోసం ఒక చిన్నసైజు గున్న ఏనుగును పెళ్ళాడాల్సి వచ్చినా నాకప్పట్లో విచారం కలగ లేదు.

తన ఐదవతనం కోసం అంటే నాకోసం ఎప్పుడూ పూజా పునస్కారాలతో మునిగి తేల్తూ - దేవుడి ప్రసాదాల్తో తన ఒళ్లును మరింత దేశ జనాభాలా పెంచుకు పోతున్న నా సతీమణి వల్ల నాకు లోపించిన ఆనందాన్ని భర్తీ చేసుకునేందుకే నాకీ కేంప్‌లు - పులివేళలు -

అయితే ఇన్నేళ్ల జీవితం ఒక ఎత్తు -

వారం క్రితమే విశాఖపట్నం ట్రిప్ ఒక ఎత్తు -

జోగులుని ఈ వారం రోజులుగా తలుచుకోని రోజు లేదు. వాడు నా కందించిన లేడి నాకెప్పుడూ తారస పడలేదు ఇంతదాకా -

ఆ నెత్తురు రుచి చూసిన నాకు ప్రాణం ఆగక - జిహ్వ చావక - పడ్డ అగచాట్లు ఫలితమే మళ్లీ వారం తిరక్కుండా వేయించుకున్న విశాఖపట్నం టూర్ -

జోగుల్ని ఆరోజు వందరూపాయలతో ముంచెత్తాను.

ఈసారి అందుకే వాడు ఎంత కష్టమైనా అదే లేడిని సంపాదించి నా పులివేళకు సిద్ధంచెయ్యక మానడు-

కాని ఈ రోజు ఎందుకింత ఆలస్యం?

బెట్టు చేస్తున్నాడా!

నా ఆత్రం పసికట్టి ఎక్కువ డబ్బులకి గేలం వేద్దామనా?

ఎంత కావాలన్నా - నా జీవితంలో సంపాదించిన దంతా ఒడ్డేయమన్నా నేను సిద్ధమే -

అంత రుచిగల లేడి -

ఆరోజు -

నా రూం తలుపు నెమ్మదిగా తెరుచుకుంది.

జోగులని నాకు తెలుసు -

తెచ్చిన పిల్ల రేటు చెప్పి తన కమిషన్ చెప్పి నా ఆనందానికి ఎక్కువ అంతరాయం కలిగించకుండా వెళ్లిపోయే జోగులు - కాని -

'బాబుగారూ!'

వన్నని మువ్వ పలికినట్టనిపించింది.

రాటుదేలిన జోగులు కంఠాన్ని ఎగురు చూసిన నేను తెలియని ఆకర్షణలో వెనక్కి తిరిగాను -

ఎఱ్ఱని పరికిణీ - జాకట్టు -

చెవులకి నకిలీ జూకాలా -

ఎఱ్ఱగాజులు -

లక్క పిడతలా బుల్లి నోరు -

పసితనం ఆరని ముఖం -

బెదురు చూపులు -

అన్నిటికంటే నన్నాకర్షించింది అమాయకత్వం వదలని కళ్లు - పచ్చి వయస్సు -

'బాబుగారు మరీ కసుగాయ - పదమూడేళ్ళు - జాగ్రత్త బాబూ ! తమరి గారికోసం ఏరి తీసుకొచ్చాను - నా ఆడదానికి తెలిస్తే నన్ను నరికి పోగులు పెడుతుంది. గంటకల్లా బిళ్లో దింపెయ్యాల

- బాగా బలిసిన పిల్ల – జాగ్రత్త బాబూ!'

తాగివున్న జోగులు మాటలు వికార్భంగా వున్నాయి. అవి మాటలు నా చెవిలోకి పూర్తిగా దూరాయో లేదో గాని ఆ పిల్ల అందం నన్ను వెర్రెక్కించేస్తోంది- కసుగాయ – జీవితంలో కసుగాయతో తొలి అనుభవం –ఎప్పుడూ రాటు తేలిన బండ ముఖాలు – లావు పెదవులు – గారపళ్లు – పొగరు ఒళ్లు చూసి చూసి మొహం మొత్తిన నాకు అమృత స్నానం చేస్తున్నట్టుంది.

పొత్తిగా పసిపిల్ల – స్కూల్లో చదువుకుంటున్నట్టుంది.

కాని కలికాలం – స్కూలు చదువుకూడ అవకుండా పిల్లలు ఎంత బరితెగించిపోతున్నారు?

పేదరికమా? పిపిమాలా?

ఏమైతే నాకెందుకు? నాలోటివాళ్లు బ్రతికేదేలా? డబ్బు పడేస్తే మాత్రం ఇలాంటి వాళ్లు దొరుకుతారా?

'నీ పేరేంటి?'

పేరుతో నాకు పనిలేకపోయినా తలుపులు మూస్తూ అడిగాను –

సన్నని మువ్వ పలుకు –

'అనామిక'

పక్కున నవ్వాను – ఆ పిల్ల బెదిరింది.

'అదేం పేరు!' మీ అమ్మా నాన్నా బాగా చదువుకున్నారా!

'ఆ! ఒకప్పుడు బాగా బతికాం! నాన్న ఆక్సిడెంట్‌లో చచ్చిపోయాడు – అమ్మకి అదేదో జబ్బు – డబ్బుకావాలి నిజంగా నూట ఏభై ఇస్తారా?'

అమాయకంగా అడిగింది అనామిక –

'నూట ఏభై!!!' నాలో ఆశ్చర్యం కట్టలు తెంచుకుంది. జోగులు నాతో అబద్ధం చెప్పాడా? లేక ఈ పిల్లని బుట్టలో వేసేందుకు అలా చెప్పాడా? లేక ఈ పిల్ల – ఎంతో అమాయకురాలనుకుంటున్న ఈ కసుగాయ అతి తెలివి తేటలు ప్రదర్శిస్తోందా?

'బాబుగారు! ఒక గంటలో నాకు డబ్బులిచ్చి నిజంగా పంపేస్తారా?' – ఆపిల్ల కంఠంలో సందేహం- ఆపిల్ల మీద రవంత సానుభూతి కూడ కలుగలేదు-

పిల్లకివన్నీ మామూలే – ఏవో కల్లబొల్లి కబుర్లు చెప్పి ఈ వయసుమంచే ఎక్కువ డబ్బులు వడికేయడం-

మరి ఆలోచించి టైము వేస్ట్ చెయదలచుకోలేదు-

నాలో రాక్షసుడు లేచాడు –

లేడి సన్నగా వణికింది –

బుగ్గమీద నా గాటు గట్టిగానే పడినట్టుంది – కెవ్వున అరవబోయి తమాయించుకుంటున్న కళ్లు-

నా ఆకలి తీరేసరికి కసుగాయ సొమ్మసిల్లింది –

బుగ్గమీద నల్లని చారికలు –

లేత శరీరం వడిలి పోయింది –

నాలో అంతులేని తృప్తి-

దాని వెల – ఆ పిల్ల చేతిలో కోరినట్టుగానే నూటయాభై పెట్టి నా కర్తవ్యం తీరిపోయినట్టు భావించాను –

ఆ రోజు జోగులుకి మరో ఏభై సమర్పించుకున్నాను-

ఆ పిల్ల గుర్తొచ్చి ఈరోజు జోగులు చేస్తున్న ఆలస్యానికి మండిపోతోంది –

కాదు – ఆ పిల్ల కోసం నా శరీరం, మనసు దహించుకు పోతున్నాయి –

టైము చూసాను –

నాలుగయింది – ఉలిక్కి పడ్డాను – కోపంతో నా మనసు కుతకుతలాడి పోయింది- వేట తప్పిన పులి రౌద్రం.

హోటలు కుర్రాడినడిగి జోగులు గుడిసె పట్టుకున్నాను-

నాలో పట్టుదల – ఏమైనా నా కోరిక తీరకుండా ఈ ట్రిప్ పూర్తవదు –

'జోగులూ!'

బయటికొచ్చిన ఆకారాన్ని జోగులుగా గుర్తించే సరికి నా మతి పోయింది –

మంచి పొగరుతో ఎప్పుడూ నిషాలో ఉండే జోగులు పీనుగులా ఉన్నాడు – అపుడే శ్మశానంలో తన వాళ్లను తగలబెట్టి వచ్చిన శోకమూర్తిలా వున్నాడు-

నన్ను చూసి వేదాంతిలా నవ్వాడు –

నా కోపం తగ్గుతూంది –

'కబురు పెడితే రాలేదేం?' – నా కంఠంలో సాత్వికత-






'పదండి బాబు'- నన్ను దగ్గర్లో గుడిసెలన్నీ దాటించి గుట్ట దగ్గరికి తీసికెళ్లాడు- నా కాళ్లమీద పడిపోయాడు-

'నన్నొదిలేయండి బాబూ! నేను చేసిన పాపాలకి తగిన శిక్ష వేసింది నా ఆడది – నానింక ఇలాటి గోరాలు చేయ్యలేను-'

'ఆ పాపిష్టి డబ్బు కోసమే నాను గడ్డి తిన్నాను బాబూ! కసుగాయని కూడ చూడకుండా కత్తి ఏటకి బలిపెట్టాను. ఆ పిల్లతండ్రి ఎపుడో చచ్చిపోయి-తల్లికి పుట్టెడు జబ్బు ముంచుకొస్తే- డాట్టరు ఆ తల్లి బతకడానికి నూటేభై రూపాయల ఇంజీసన్ రాసాడు. అందుకోసం ఏ పాపం తెలియని కసుగాయ నా కాడకొస్తే డబ్బు కక్కుర్తి కోసం నాను పులికి బలి పెట్టాను బాబూ! బిడ్డ గోలెడుతున్నా ఇనకుండా ఆ పిల్లకాడ మరో ఏభైగుంజాకున్నాను.

కాని నాపాపానికి ఇముక్తి లేదు బాబూ! డాకేటరు కరుణించి మరో ఏభైవేసి ఆ పిల్ల ముఖం సూసి ఆ తల్లికి ఇంజీసను జేసి బతికించాడు బాబూ! కాని ఆ పిల్ల పిందటికి తట్టుకోనేక ఆ రేతిరే సచ్చిపోయింది-

'ఆ! అనామిక చచ్చిపోయిందా!' నాలో నవనాడులూ ఎవరో క్రుంగదీసినట్టయ్యింది – నా కోరికకు ఆనకట్టపడింది –

'తాగొచ్చి ఆ రేతిరి నాను వాగిన వాగుడు నా ఆడది విని ఏం చేసిందో తెలుసా బాబూ! నా కన్న కూతురికి ఇసం పెట్టి నన్ను శపించి- తను ..గేసుకు సచ్చిపోయింది బాబూ'- వెబల్లు మన్నాడు జోగులు –

కాని ఆ ఏడుపు నా చెవులకు సోకడం లేదు –

ఆ రోజు పులి వేటు తిన్న లేడి గిలగిల–

కెవ్వుమన్న కేక బయటకి రాకుండా నీళ్లుకుక్కుకున్నలేత కళ్ళు–బుగ్గల మీద నల్లని చారికలు – పెదవుల మీద ఎఱ్ఱని గాట్లు –

"గంటయ్యాక నూట ఏభై ఇస్తారా నిజంగానే ఇస్తారా బాబుగారు" మువ్వల చప్పుడులా సన్నని కంఠం – నన్ను తరుముతున్నాయి-

'బిడ్డకి డబ్బెలాగొచ్చిందో తెలియక-ఎందుకు సచ్చిపోయిందో తెలవక-ఆ కన్నతల్లి కడివెడు శోకం నన్ను కాల్చేస్తోంది బాబూ!'

నాలో పులి కరిగిపోయింది – తల్లికి డబ్బు యిచ్చి నాపాపం కడుక్కుందామనుకున్న నాకు జోగులు చూపించిన ఆకారాన్ని చూసి సన్నగా గుండెలో పోటు మొదలై – చెమటలతో ఊపిరి ఆడడటం లేదు.

ఆ ఆకారం – పధ్నాలుగేళ్ల క్రితం నాన్నకిష్టంలేని పెళ్లి చేసుకుని వెళ్లిపోయిన నా రక్తం పంచుకున్న చెల్లెలు కృష్ణవేణి.

నా కళ్లముందు చీకట్లు–

పడిపోతున్న నన్ను పట్టుకున్న ఏవో చేతులు

నా చెవిలో – 'డబ్బులిస్తారా బాబుగారూ'- సన్నని మువ్వల చప్పుడు – సముద్రపు హోరులా ఉధృతమైపోయి నన్ను ముంచేస్తోంది. ●